
మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి



మనం
జనం కోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
బుధవారం | 15 | ఏప్రిల్ | 2026 పేజీలు : 12



2వ పేజీలో

# ప్రజా భద్రతే ధ్యేయంగా ఆధునిక పోలీసింగ్



2వ పేజీలో

# టిడిపి హయాంలోనే గ్రామాల అభివృద్ధి : మంత్రి కింజరాపు




2వ పేజీలో

## నేడు ఏపీ ఇంటర్ ఫలితాలు

**ఆనందపురం , ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** ఏపీలో ఇంటర్మీడియట్ ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. రేపు (బుధవారం) ఉదయం 10:31 గంటలకు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను బోర్డు వెల్లడించనుంది.

# వార్షిక క్రీడా పోటీల ముగింపులో పాల్గొన్న జిల్లా కలెక్టర్




2వ పేజీలో

**విశాఖపట్నం , ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** నగర పోలీసు కమీషనర్ డా. శంఖబ్రత బాగ్చి, ఆదేశాలతో నిర్వహించిన విశాఖపట్నం సిటీ పోలీసు విభాగం యొక్క



## సింహాచలం దేవస్థానానికి లక్ష విరాళం

**సింహాచలం , ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో కొనసాగుతున్న శ్రీ సింహాద్రీనాథ శాశ్వత అన్నప్రసాద పథకానికి మంగళవారం ఒక దాత విరాళాన్ని అందజేశారు.పశ్చిమ గోదావరి జిల్లా, పెంటపాడుకు చెందిన ఇందుకూరి వెంకట రామరాజు స్వామివారి అన్నప్రసాద పథకం నిమిత్తం రూ. 1,00,000/- (అక్షరాలా ఒక లక్ష రూపాయలు) ఫోటో కాల్ ఆఫీస్ నందుగల డొనేషన్ కౌంటర్ నందు నగదును చెల్లించి రసీదు పొందిన అనంతరము దాతకు ప్రోటోకాల్ పర్యవేక్షణ అధికారి ఏ. త్రిమూర్తులు విరాళాన్ని సంబంధిత బాండ్‌ను అందజేశారు.

## నూతన పోలీస్ స్టేషన్ భవనాలు ప్రారంభించిన స్పీకర్ అయ్యన్న హోంమంత్రి వంగలపూడి అనిత



2వ పేజీలో

## విదేశీ విద్యార్థులకు కనకమహాలక్ష్మి అమ్మవారి ఉద్యోగుల సహకారం

**విశాఖపట్నం , ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** విద్యాభ్యాసం కోసం విశాఖపట్నం వచ్చి అనేక ఇబ్బందులు పడుతున్న విదేశీ విద్యార్థినీలకు కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఉద్యోగులు ఆర్థిక సహాయాన్ని అందించి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సంఘటన సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇటీవల దినపత్రికలో “జాడ లేని అయినోళ్లు ఆగని కన్నీళ్లు” అను వార్తా ద్వారా విదేశాలనుండి విశాఖపట్నం వచ్చి చదువుకొంటున్న ఇరాన్ దేశస్థులు ఇంటి అద్దె చెల్లించడానికి డబ్బులేక తినడానికి తిండి లేక పిల్లలతో అవస్థలు పడుతున్నట్లుగా అంతేగాక ఆ దేశంలో తమవారి జాడ తెలియక, సమాచారం లేక కన్నీరు అవుతున్నట్లుగా తెలియవచ్చినందున, శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఉద్యోగులు అప్పటికప్పుడు నిర్ణయించుకొని రూ. 50,000/-లు అందరు ఉద్యోగులు

11వ పేజీలో

# ప్రజా భద్రతే ధ్యేయంగా ఆధునిక పోలీసింగ్



**ఒకటి తరువాయి**

**అనకాపల్లి / నర్సీపట్నం , ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం సబ్ డివిజన్ పరిధిలోని నాతవరం, కృష్ణదేవిపేట ,గొలుగొండ మండలాల్లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, హోంమంత్రి వంగలపూడి అనిత ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టి,జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వం ఒక్కో పోలీస్ స్టేషన్‌కు రూ. 2.5 కోట్ల చొప్పున నిధులు కేటాయించారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ భవనాలు నిర్మించబడ్డాయి. ఈ నూతన భవనాల్లో సిసిటివి కెమెరాలు, ఆధునిక కౌన్సిలింగ్ గదులు, మహిళా పోలీసులకు ప్రత్యేక విశ్రాంతి గదులు బందోబస్తు విధుల కోసం వచ్చే సిబ్బందికి అవసరమైన అన్ని వసతులు కల్పించారు. ముఖ్య అతిథుల చింతకాయల అయ్యన్నపాత్రుడు

ప్రభుత్వం ప్రజల భద్రతకు పెద్దపీట వేస్తూ పోలీస్ వ్యవస్థను ఆధునీకరిస్తోందని తెలిపారు. జిల్లా పోలీసులు గత రెండు సంవత్సరాలుగా ఎస్పీ నేతృత్వంలో బాగా పని చేస్తున్నారు

# టిడిపి హయాంలోనే గ్రామాల అభివృద్ధి : మంత్రి కింజరాపు



**ఒకటి తరువాయి**

**టెక్కలి , ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే గ్రామాల అభివృద్ధి చెందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు తెలిపారు. మంగళవారం టెక్కలిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రామాలు అభివృద్ధి తెలుగు దేశం పార్టీ హయాంలో జరిగిందన్నారు. అనంతరం గ్రామంలో రూ 4 కోట్ల రూపాయలు సీసీ,బీటీ రహదారులు, జల్ జీవన్ మిషన్ ద్వారా తాగునీటి ట్యాంక్, శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు.నేరేడు బ్యారేజీ నిర్మాణం పూర్తయితే జిల్లా ముఖ చిత్రం మారనుందనీ, రూ.1000 కోట్ల రూపాయలతో ఏడాదిన్నరలో బ్యారేజ్ పూర్తి చేస్తామని ,వైకాపా అయిదేళ్ల పాలనలో రహదారులపై ప్రయాణం నరకాన్ని తలపించిందనీ,కూటమి అధికారంలోకి వచ్చాక అభివృద్ధికి బాటలు వడుతున్నాము. రహదారుల రూపురేఖలు మారుతున్నాయనీ,నియోజకవర్గంలో ప్రతి ఇంటికి రూ,625 కోట్ల రూపాయలుతో స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోట నేతలు నాయకులు కార్యకర్తలు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు ఏపీ ఇంటర్ ఫలితాలు

**ఒకటి తరువాయి**

ఈ విషయాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా ధ్రువీకరించారు. విద్యార్థులు అధికారిక వెబ్సైట్ resultsbie.ap.gov.in తమ హాల్ టికెట్ నంబర్ నమోదు చేసి ఫలితాలను చూసుకోవచ్చు. 9552300009 'మన మిత్ర' వాట్సప్ నంబర్కు 'హాయ్' అని పంపినా ఫలితాలు తెలుసుకోవచ్చు.

# వార్షిక క్రీడా పోటీల ముగింపులో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఒకటి తరువాయి**

ఏన్యు యల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ముగింపు వేడుకలకు విశాఖపట్నం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఎం.అభిషిక్త్ కిషోర్, ముఖ్య అతిథిగా పాల్గొని, నగర పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో మీట్ నందు విజేతలకు బహుమతులు అందజేశారు.నగర ఆర్మూడ్ రిజర్వ్ మైదానం నందు నిర్వహించిన ఈ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ నందు మొత్తం 10 టీమ్(వెస్ట్ సబ్–డివిజన్, సౌత్ సబ్–డివిజన్, నార్త్ సబ్–డివిజన్, హార్బర్ సబ్–డివిజన్, ఈస్ట్ సబ్–డివిజన్, ద్వారకా సబ్–డివిజన్, ట్రాఫిక్ డివిజన్, స్పెషల్ వింగ్ టీమ్(స్పెషల్ బ్రాంచ్ , సైబర్ క్రైమ్, టాస్క్ ఫోర్స్ , కంట్రోల్ రూమ్,ఉమెన్ పోలీస్ స్టేషన్, సీ.సీ.ఆర్.బి) లు పాల్గొన్నాయి. ముందుగా టీంలు మార్చ్ ఫాస్ట్ ద్వారా గౌరవ వందనం స్వీకరించిన ముఖ్య అతిథి ఎం.అభిషిక్త్ కిషోర్, మొదటగా 100 మీటర్స్ మెన్, 100 మీటర్స్ ఆఫీసర్స్, టగ్ ఆఫ్ వార్ క్రీడలను ప్రారంభించి, వీక్షించడం జరిగినది. ముఖ్య అతిథి మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ కి, డిసిపి కి, వేదికపై ఉన్న పోలీస్ అధికారులకు, నా పోలీస్ మిత్రులకు, వారి కుటుంబ సభ్యులు, ఇంత ఘనంగా 'యాన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్'ను ఏర్పాటు చేసి, ముఖ్య అతిధిగా ఈ కార్యక్రమానికి ఆహ్వానించినందుకు సిపికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు, సాధారణంగా ఎప్పుడూ అత్యవసర విధులు, విఐపి విజిట్‌లు లేదా సీరియస్ ప్రోగ్రామ్‌లలో కలుస్తామని, కానీ ఈ రోజు ఇలాంటి ఒక ఆహ్లాదకరమైన వాతావరణంలో, మిమ్మల్ని క్రీడా దుస్తుల్లో ఉత్సాహంగా చూడటం చాలా సంతోషంగా ఉందనీ, మనం డ్యూటీని ఎంత సీరియస్‌గా తీసుకుంటామో, మన ఫిట్‌నెస్‌ను కూడా అంతే సీరియస్‌గా తీసుకోవాలనీ, స్పోర్ట్స్ కేవలం శారీరక దృఢత్వానికే కాకుండా, మానసిక ఉల్లాసానికి, ఒత్తిడిని తగ్గించుకోవడానికి ఎంతో దోహదపడతాయనీ తెలిపిన కలెక్టర్ , గెలుపోటముల కంటే కూడా




అందరం కలిసి ఒక టీమ్‌లా పార్టిసిపేట్ చేయడం ముఖ్యం. ఇది అధికారుల మధ్య బాండింగ్‌ను పెంచుతుంది. గతంలో తాను ఈస్ట్ గోదావరి జిల్లాలో ఉన్నప్పుడు జరిగిన క్రికెట్ మ్యాచెస్ మరియు స్పోర్ట్స్ మీట్స్ జ్ఞాపకాలు ఈ సందర్భంగా గుర్తొస్తున్నాయి. ఆ అనుభవాలు నిత్యం విధి నిర్వహణలో ఎంతో సహాయపడతాయని తెలిపారు, ఈ స్పోర్ట్స్ మీట్ ఇన్స్పిరేషన్‌తో, త్వరలోనే రెవెన్యూ విభాగంలో కూడా ఇటువంటి క్రీడా పోటీలను నిర్వహించాలని భావిస్తున్నామని . ఇది విశాఖపట్నంలో ఒక మంచి సంప్రదాయంగా కొనసాగాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ క్రీడల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ తాను విజేతలుగానే భావిస్తున్నానని, మార్చ్ ఫాస్ట్ నుండి ప్రతి ఈవెంట్ వరకు మీరు చూపిన ఉత్సాహం అభినందనీయమని తెలిపారు.అనంతరం ముఖ్య అతిధి చేతుల మీదుగా విజేతలకు పతకాలు అందజేసి, అభినందనలు తెలియజేశారు, కలెక్టర్ విశాఖపట్నం సిటీ పోలీసు విభాగం ఏన్యుయల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ను ముగిస్తున్నట్లు ప్రకటన చేశారు, స్పోర్ట్స్ మీట్ జెండాను క్రిందకు దించి, ముఖ్య అతిధికి అందజేయగా ముఖ్య అతిథి సీపీకి భద్రపరుచుటకై అందజేశారు.20 ఈవెంట్ల యందు 140 పైగా జరిగిన పోటీలలో 250 మంది విన్నర్స్ మరియు రన్నర్స్ గా నిలిచిన ఈ కార్యక్రమంలో డి.సి.పి–1(ఎల్‌డఓ) డి.సి.పి–02(ఎల్‌డఓ), డి.సి.పి(క్రైమ్స్), డి సి పి అడ్మిన్ నగర ఏ.డీ.సి.పి లు, ఏ.సి.పి లు, సీఐ లు, ఆర్.ఐ లు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన పోలీస్ స్టేషన్ భవనాలు ప్రారంభించిన స్పీకర్ అయ్యన్న హోంమంత్రి వంగలపూడి అనిత

**ఒకటి తరువాయి**

**గొలుగొండ , ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :**గొలుగొండ మండలం లో గొలుగొండ, కేడీపేట నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, హోమ్ శాఖామంత్రి వంగలపూడి అనిత మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో నాతవరం గొలుగొండ మండలాల మీదుగా గంజాయి అక్రమ రవాణా కొనసాగుతుందని దీనిపైన చర్యలు తీసుకోవాలని హోం మంత్రి అనితను కోరారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా నిరోధానికి ప్రత్యేక చర్యలు చేపట్టామని గంజాయి సాగును నిర్మూలించామని ఆరు నెలలో గంజాయి రవాణాను పూర్తిస్థాయిలో అరికడతామని చెప్పారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామని, టెక్నాలజీని ఉపయోగించుకుంటూ నేర నియంత్రణ చేస్తున్నామని హోమ్ మంత్రి అనిత అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ జనరల్ వైజాగ్ రేంజ్ గోపీనాథ్ శెట్టి, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, నర్సీపట్నం డిఎస్పి పి శ్రీనివాసరావు, అనకాపల్లి డిఎస్పి శ్రావణి, రూరల్ సీఐ రేవతమ్మ, ఎమ్మార్వో కాకర నూకరాజు, ఎంపీడీవో



శ్రీనివాసరావు,జనసేన నియోజకవర్గ ఇన్చార్జి రాజన్న సూర్యచంద్ర, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు తారక వేణుగోపాల్, నాయక బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పుల్లేటికుర్తి రమేష్,ఎల్లవరం మాజీ సర్పంచ్ కొల్లి రాంబాబు, చోద్యం సర్పంచ్ ఆదపురెడ్డి గోపాలకృష్ణ, జోగంపేట మాజీ సర్పంచ్ బాబ్జి, రావణాపల్లి సర్పంచ్ సత్యనారాయణ, గొలుగొండ మాజీ సర్పంచ్ పారేపల్లి నాగేశ్వరరావు, బిజెపి సంపర్గా అభినయ కన్వీనర్ గాది శ్రీనివాసరావు, జోగంపేట స్కూల్ చైర్మన్ గుడివాడ మురళి,కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చింతపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ జయంతి



**చింతపల్లి , ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** చింతపల్లిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్లూరి సీతారామరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శతక బుల్లి బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కంకిపాటి వీరన్న పడాల్, సాగిన కృష్ణ పడాల్, గోపీనాథ్, సూరిబాబు, రమణ, బాబురావు, అప్పల నరసయ్య, రాంబాబు, రామచంద్ర, చిరంజీవి తదితర నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు అంబేద్కర్ సేవలను స్మరించుకుని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు

# జూ లో అస్సాం నుంచి వచ్చిన సింహం లియో మృతి



**భీమునిపట్నం, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాల లో విషాదం నెలకొంది. జంతువుల మార్పిడి కార్యక్రమంలో భాగంగా గత నెలలో అస్సాం జూ నుంచి తీసుకువచ్చిన లియో అనే ఏడేళ్ల మగ ఆసియాటిక్ సింహం మంగళవారం మృతి చెందింది. అస్సాం నుండి వచ్చినప్పటి నుంచి క్వారంటైన్‌లో ఉన్న ఈ సింహానికి మార్చి19న నిర్వహించిన పరీక్షల్లో ట్రైపానోసోమియాసిస్/ ఎర్లికియోసిస్ వంటి ప్రమాదకరమైన హీమోప్రొటోజోయన్ వ్యాధులు సోకినట్లు నిర్ధారణ అయింది. ఈవ్యాధుల కారణంగా కాలక్రమేణా సింహం యొక్క శరీరంలోని పలు ప్రధాన అవయవాలు పని చేయడం మానేశాయి. సింహం అనారోగ్యంపై స్పందించిన జూ అధికారులు, నిపుణులైన వెటర్నరీ వైద్యుల పర్యవేక్షణలో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ ప్రకారం మెరుగైన చికిత్స అందించారు. లియోను రక్షించేందుకు అన్ని విధాలుగా శ్రమించామని, ఉన్నత ప్రమాణాలతో కూడిన వైద్యం అందించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని జూ క్యూరేటర్ జి.మంగమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.

# బడుగు వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



**సింహాచలం, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** సింహాచలం నవదళిత యువ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ మేధావి, బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా 98వ వార్డు మాజీ కార్పొరేటర్ పిసిని వరహా నరసింహం, మరియు కూటమి నాయకులు ,పాశర్ల ప్రసాద్, నవదళిత యువ సేవా సంఘం అధ్యక్షులు శివ మునపర్తి, మరియు కమిటీ సభ్యులు , కాలనీ వాసులు, డ్వాక్రా మహిళలు, పెద్దలు,యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గీత కార్మికుల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడిగా సంపంగి



**విశాఖపట్నం, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నంలోని ఎంవిపి కాలనీ వి యు డి ఎ కళ్యాణ మండపంలో గీత కులాల ఐక్య వేదిక కోర్ కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోయే రోజుల్లో ఐక్య వేదిక జిల్లా కమిటీని బలోపేతం చేయాలని సభ్యులు ఏకగ్రీవంగా నిర్ణయించారు.?ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ సెక్రటరీ అప్పారి గిరిబాబు , జిల్లా అధ్యక్ష పదవికి సంపంగి శ్రీనివాస్ పేరును ప్రతిపాదించగా.. కమిటీ సభ్యులందరూ కరతాళ ధ్వనుల మధ్య ఆయన నియామకానికి పూర్తి మద్దతు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షులు సంపంగి శ్రీనివాస్ ని, అప్పారి గిరిబాబు ని సభ్యులు ఘనంగా సన్మానించారు.

# భారత రాజ్యాంగ నిర్మాణ శిల్పి అంబేద్కర్

**- 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన అనకాపల్లి జిల్లా పోలీసులు**




**అనకాపల్లి, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశాల మేరకు, భారత రత్న, మహనీయ తత్వవేత్త డా॥ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను జిల్లా పోలీసు కార్యాలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో, అంకితభావంతో నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు ముఖ్య అతిథిగా హాజరై, డా॥ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పమాలలు సమర్పించి ఘన నివాళులర్పించారు.?ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వారు కాదు, ఆయన బడుగు, బలహీన వర్గాల శాశ్వత ప్రేరణశక్తి దేశ ప్రజలందరికీ ఆదర్శప్రాయులు. అకుంఠిత విద్యా సాధనతో, సామాజిక అసమానతలపై పోరాటంతో ఆయన భారత దేశ భవిష్యత్తును మార్చిన మహనీయుడు.?కుల, మత, లింగ విభేదాలు లేని సమానత్వ సమాజం కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యున్నతమైనది. స్త్రీలకు విద్యా హక్కులు, వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడంలో ఆయన కృషి అమోఘం.అంబేద్కర్ చూపిన బాటలో నడుస్తూ, దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.బి ఇన్స్పెక్టర్ లక్ష్మి , ఇతర అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు

# చింతపల్లిలో మహిళలు, పిల్లల భద్రతపై అవగాహన ర్యాలీ




**చింతపల్లి , ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** చింతపల్లిలో మహిళలు మరియు పిల్లల భద్రతపై అవగాహన కల్పించేందుకు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా, సి ఇ వినోద్ బాబు ఆధ్వర్యంలో పాత బస్టాండ్ నుంచి టీ జంక్షన్ వరకు జరిగిన ఈ ర్యాలీలో సుమారు 200 మంది పాల్గొన్నారు. పోలీసులు, విద్యార్థులు కలిసి ప్రజల్లో భద్రతపై చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో 112కు కాల్ చేయాలని, మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. పిల్లల భద్రతలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలపై జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

# అంబేద్కర్ కు ఘన నివాళి



**భీమునిపట్నం, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఘనంగా నివాళు లర్పించారు. 135 వ జయంతి సందర్భంగా మధురవాడ జోనల్ కార్యాలయం వద్ద గల విగ్రహానికి మంగళవారం పూలమాలలు వేశారు. అణగారిన వర్గాల్లో చైతన్యాన్ని తీసుకువచ్చిన అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికో పరిమితం కాదన్నారు. చదువుతో ఉన్నత స్థాయికి చేరవచ్చని నిరూపించి యువతకు మార్గదర్శకుడయ్యారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరాజు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గరే గుర్నాథ్, పిల్లా వెంకట్రావు, కానూరు అచ్యుతరావు, మన్యాల సోంబాబు, చెట్టుపల్లి సన్యాసిరావు, నాగోతి సత్యనారాయణ, లొడగల అప్పారావు, నాగోతి శివాజీ, లొడగల జానకిరామ్, దాసరి శ్రీనివాస్, పోలిశెట్టి నాగేశ్వరరావు, చెట్టుపల్లి గోపీ, బోయి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జాతి కోసం రాజకీయ నాయకులు మారమని అంబేద్కర్ సాక్షిగా "తెలుగు శక్తి" మనవి

- జాతిని తాకట్టు పెట్టి పదవులు తెచ్చుకునే నాయకులు కాదు..
- జాతి కోసం పదవులను తృణప్రాయంగా వదులుకునే నిజాయితీ గల నాయకులు కావాలి
- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ (బివిఆర్)



**విశాఖపట్నం, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి సేవలను స్మరించుకుంటూ తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ (బివిఆర్) మంగళవారం ఉదయం విశాఖపట్నంలో ఎల్ఐసి బిల్డింగ్ దగ్గర ఆయన విగ్రహానికి పూలుమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బివిఆర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ శిల్పి, సంఘ సంస్కర్త మరియు దళితుల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడు. మహర్ కుటుంబంలో జన్మించి, చిన్నతనంలో కుల వివక్షను ఎదుర్కొన్న ఆయన, అపారమైన మేధస్సుతో ఉన్నత విద్యను అభ్యసించారు. స్వతంత్ర భారతదేశపు మొదటి న్యాయశాఖ మంత్రిగా, అంటరానితనం నిర్మూలనకు మరియు సమానత్వం కోసం కృషి చేశారు. జాతిని తాకట్టు పెట్టి పదవులు తెచ్చుకునే నాయకులు కాదు మనకు కావాల్సింది జాతి కోసం పదవులను తృణప్రాయంగా వదులుకునే నిజాయితీ గల నాయకులు కావాలి అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోరుకునే వారని ఇప్పటికైనా జాతి కోసం రాజకీయ నాయకులు మారమని అంబేద్కర్ సాక్షిగా తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పప్పూరు నికుంజ్, ఫిలిం డైరెక్టర్ వి.వంశీ బాబు, ప్రొఫెసర్ పెంటకోట త్రినాధరావు, కంఠంనేని కృష్ణ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణే అంబేద్కర్ కు ఘనమైన నివాళి..ఘనంగా దేవరాపల్లిలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు






**దేవరాపల్లి , ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** రాజ్యాంగ పరిరక్షణే అంబేద్కర్ కు ఘనమైన నివాళి అని పలువురు నాయకులు అంబేద్కర్ స్ఫూర్తిని కొనియాడారు. మండలంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. దేవరాపల్లి అంబేద్కర్ యూత్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని పండగలా నిర్వహించారు. కాలనీలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అలంకరణ అనంతరం అక్కడ నుంచి మెయిన్ రోడ్డుకు భారీ ర్యాలీ నిర్వహించి, స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మాజీ సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, కాలనీ పెద్దలు అంబేద్కర్ కు పూలమాల అలంకరణ చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, యూత్ సంఘ సభ్యులు, దళిత నాయకులు పాల్గొని అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించారు.

# రాజ్యాంగంతో అందరికి సమానత్వంను కల్పించిన మహనీయుడు అంబేద్కర్ : విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

**విజయనగరం, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** భారత రత్న డా. బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతిని స్థానిక బాలాజీ జంక్షన్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ముఖ్య అతిధిగా హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ - బడుగు, బలహీన వర్గాలకు ఆరాధ్య దైవం, దేశం లోని అన్ని వర్గాలకు ఆదర్శమూర్తి, ఉన్నత వర్గాల నుండి వివక్ష ఎదుర్కొంటూ, ఎన్ని ఇబ్బందులు వచ్చినా లక్ష్య సాధనలో వెనుకంజ వేయకుండా, ఉన్నత చదువులు చదివి, భారత దేశానికి రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన మహనీయుడు అంబేద్కర్ జయంతిని నిర్వహించుకోవడం దేశ పౌరులుగా మనందరి బాధ్యతన్నారు. అన్ని వర్గాలకు సమానత్వం ఉండాలని, సమాన వేతనాలు ఉండాలని అందరికీ రాజ్యాంగం ద్వారా హక్కులను కల్పించారన్నారు. మహిళలకు ఎక్కడ సమున్నత స్థానం ఉంటే అక్కడ అభివృద్ధి ఉంటుందని భావించి, రాజ్యాంగంలో మహిళలకు సముచిత స్థానంను కల్పించిన విజ్ఞాన వేత్తన్నారు. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలుతో దేశంలో కుల, మత, లింగ విభేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు, సమాన



వేతనాలు, సమానత్వంను కల్పించిన మహనీయుడు డా. బిఆర్ అంబేద్కర్ అని, అతను చూపిన మార్గంలో తామంతా పునరంకితులమై, సమాజానికి, దేశానికి అవసరమైన సేవలందించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత సంబంధాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా ఇంచార్జి కలెక్టర్ సేధు మాధవన్, విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్పర్సన్ పాలవలస యశస్వి, ఎస్బీ సిఐ లీలరావు, సిసిఎస్ సిఐ బి.వెంకటేశ్వరరావు, 1వ పట్టణ సిఐ ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ట్రాఫిక్ సిఐ సూరి నాయుడు, పలువురు ఎస్ఐలు, సిబ్బంది పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

## శ్రీరాంపురంలో ఘనంగా డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు



**పాయకరావుపేట, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు శ్రీరాంపురంలో మంగళవారం ఘనంగా జరిగాయి. శ్రీరాంపురం మెట్టపై ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి భారీ గజమాలలు, పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. భారీ బర్త్ డే కేక్ కట్ చేశారు. పెద్ద ఎత్తున బానా సంచా కాల్చి సందడి చేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మండల ప్రెసిడెంట్ చించలపు ప్రదీప్ (పద్దు), పార్టీ సీనియర్ నాయకులు గొర్రెల రాజుబాబు ముఖ్య అతిథిలుగా విచ్చేసి అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా భారీ అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమలరాజు నరసింహ రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు కురందాసు రమణ, పులగల వీరబద్రరావు, కలిదిండి జానకిరామరాజు, తలారి రాజా, గుడిబంటి శాంతమ్మ, చింతాకుల ధారబాబు, మెడిశెట్టి పెంటయ్య, కమిటీ ప్రెసిడెంట్ పండు సుందరరావు, సెక్రెటరీ రాయి వెంకట రమణ, పండు గోవిందు, పులగల కన్నారావు, బత్తిన త్రిమూర్తులు, పులగల రాము, మేకా ప్రసాద్, బాబ్జీ, త్రిపరాల అప్పలకొండ, రాయి సురేష్, పెద్ద సంఖ్యలో యూత్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## జి కొత్తపల్లి లో ఘనంగా అంబేద్కర్ జయంతి

**అనకాపల్లి , ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** అంబేద్కర్ జయంతి వేడుకలను జి కొత్తపల్లిలో ఘనంగా నిర్వహించారు. పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ కొల్లి సూర్యనారాయణ ఆధ్వర్యంలో సిబ్బంది గ్రామస్తులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూ మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో గ్రామంలోని అంబేద్కర్ యూత్ యువకులు సచివాలయ సిబ్బంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# మోడల్ పోలీస్ స్టేషనుగా నిలిపేందుకు చర్యలు చేపట్టాలి : విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్






**విజయనగరం , ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** విజయనగరం జిల్లా 1వ పట్టణ పోలీసు స్టేషన్ మరియు సెంట్రల్ క్రైమ్ స్టేషన్ను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,సందర్శించి, పోలీసు స్టేషన్ పరిసరాలను, స్టేషన్ లోని ప్రతీ గదిని పరిశీలించారు. జిల్లా ఎస్పీకి 1వ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ ఆర్.వి.ఆర్.కె.చౌదరి పూల బొకే అందజేసి, స్వాగతం పలికారు. స్టేషను పరిధిలో నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని, యువత గంజాయి ప్రభావానికి గురికాకుండా అవగాహన కల్పించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన క్రికెట్ బెట్టింగు, జూదం ఆడవద్దని, జీవితాలను నాశనం చేసుకోవద్దని ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 1వ పట్టణ పోలీసు స్టేషన్ను మోడల్ పోలీస్ స్టేషనుగా నిలిపేందుకు అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారు చెప్పిన సమస్యలను ఓపికగా విని తగు చర్యలు చేపట్టాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ విధిగా నిర్వహిస్తూ, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా పెట్టాలని తెలిపారు. 1వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో దొంగతనాలు జరగకుండా పగలు రాత్రి గస్తీలు ముమ్మరం చేయాలని, మరిన్ని సిసిటివి కెమెరాలను దాతల సహాయంతో అమర్చాలని, వాహన తనిఖీలు చేపట్టాలని, నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఆకస్మికంగా లాడ్జీలు, రైల్వే స్టేషన్, ఆర్.టి.సి. కాంప్లెక్స్ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్రతీ ద్విచక్ర వాహన దారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించే విధంగా చూడాలని, ప్రజలకు రహదారి భద్రత ప్రమాణాలు పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. గంజాయి ప్రభావంకు యువత ఎక్కువగా ఆకర్షితులవుతున్నారని, యువతను చైతన్యపరిచి గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు వలన కలిగే అనర్థాలను వివరించి, వారిలో మార్పు తీసుకొని వచ్చేందుకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గంజాయి అక్రమ రవాణ, వినియోగం, విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబరు 1972 లేదా డయల్ 100/112కు అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచి, గంజాయి నియంత్రణకు చర్యలు చేపడతామన్నారు. చాలామంది యువకులు చట్ట వ్యతిరేకంగా క్రికెట్ బెట్టింగు, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, విస్తృతంగా తనిఖీలు చేపట్టడంతోపాటు, యువతకు కౌన్సిలింగు నిర్వహించి, వారి మొబైల్ ఫోనులోని బెట్టింగు యాప్ లను తొలగిస్తున్నామన్నారు. మహిళలు మరియు పిల్లల రక్షణ కొరకు ఉండే చట్టాల పట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అదే విధంగా సైబర్ నేరాలు, వాట్సాప్ ద్వారా అరెస్ట్ (డిజిటల్ అరెస్ట్) పట్ల ప్రజలకు ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులకు అవగాహన కల్పించాలన్నారు. సి.సి.టి.ఎన్.ఎస్.లో ఎప్పటి కప్పుడు కేసుల వివరాలను అప్డేట్ చెయ్యాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. హిట్ అండ్ రన్ కేసులు, మిస్సింగు కేసుల్లో ఆధారాలు సేకరించేందుకు సిసిటివి 360 యాప్ ను అధికారులు తప్పనిసరిగా వినియోగించాలన్నారు. కేసుల దర్యాప్తులో చేపట్టిన చర్యలను ఈ-సాక్ష్య యాప్ నందు అప్లోడు చేయాలన్నారు. ప్రమాదాలకు ఎవ్వరూ అతీతులు కారని, పోలీసు సిబ్బంది కూడా ద్విచక్ర వాహనం నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆదేశించారు.అనంతరం, పోలీసు స్టేషనులో పని చేసే పోలీసు సిబ్బందితో జిల్లా ఎస్పీ మమేకమై, వారి సమస్యలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ చర్యలు చేపట్టారు. ఈ తనిఖీల్లో చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు, సిఐ ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, సిసిఎస్ సిఐ బి.వెంకటేశ్వరరావు, పలువురు ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్ద చెరువులో కలకలం.. వందల ఏటీఎం, పాన్ కార్డులు లభ్యం



**పోలవరం జిల్లా, చింతూరు, ఫిబ్రవరి 14 (మనం న్యూస్):** పోలవరం జిల్లా చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లి గ్రామంలో అనుమానాస్పద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పెద్ద చెరువులో వందల సంఖ్యలో ఏటీఎం కార్డులు, పాన్ కార్డులు బయటపడటంతో స్థానికంగా తీవ్ర భయాందోళనకు గురయ్యారు వివరాల్లోకి వెళ్తే... గ్రామస్తులు ఈరోజు ఉదయం చాపల వేటకు చెరువుకు వెళ్లారు. సాధారణంగా వల విసిరి చేపలు పట్టే క్రమంలో, ఈసారి చేపల బదులుగా వందల సంఖ్యలో ఏటీఎం కార్డులు, పాన్ కార్డులు వలలో చిక్కుకోవడంతో ఒక్కసారిగా వారు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ విషయం గ్రామంలో నోటిమాటగా వ్యాపించి పెద్ద ఎత్తున జనాలు చెరువు వద్దకు చేరుకున్నారు.సమాచారం అందుకున్న చింతూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు . ఈ విషయంపై మనం పత్రిక రిపోర్టర్ వివరాలు అడగగా ఎస్ఐ సంతోష్ కుమార్ స్పందిస్తూ, “ఇంత పెద్ద మొత్తంలో కార్డులు చెరువులో ఎలా పడిపోయాయనే దానిపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించినదా, లేక మరే ఇతర కారణమా అన్నది విచారణలో తేలుతుంది” అని తెలిపారు.దట్టమైన అడవి ప్రాంతంలో ఉన్న ఈ చెరువులో ఇంత పెద్ద సంఖ్యలో కార్డులు లభించడం పలు అనుమానాలకు తావిస్తోంది. కొందరు ఇది అక్రమ కార్యకలాపాలకు సంబంధించి ఉండవచ్చని, మరికొందరు ఇతర ప్రాంతాల నుంచి తెచ్చి పడేసి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం పోలీసులు కార్డుల వివరాలు సేకరించి, వాటి యజమానులను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెలుగులోకి రానున్నాయి.

## మహోన్నత వ్యక్తి అంబేద్కర్



**ఆనందపురం, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలం వేములవలస పంచాయితీ ఎస్సీ కాలనీలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మండల పార్టీ అధ్యక్షులు తాట్రాజు అప్పారావు, వేములవలస ఉపమాజీ సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా జనసేన భీమిలి ఇన్చార్జి సందీప్ పంచకర్ల హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన రూపొందించిన భారత రాజ్యాంగం వల్లే దేశంలో సమానత్వం, న్యాయం, హక్కుల పరిరక్షణ సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ బి నాయుడు, మహంతి శివాజీ, రౌతు నాగరాజు, తమ్మిన అప్పలరాజు, ఉప్పాడ సీతారాం, యశోద స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొని అంబేద్కర్ కి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముందు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

## సాంస్కృతి సంప్రదాయాలు ఎంతో ముఖ్యం పాటూరి



**అనకాపల్లి /చీడికాడ ఏప్రిల్ 14 మనం న్యూస్ :** ప్రస్తుత సమాజంలో సంస్కృతి సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంత ఉందని వైసీపీ సీనియర్ నేత పాటూరి రమణ అభిప్రాయం వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని మంచాల గదబూరు లో జరుగుతున్న ఇటికల పండుగ సందర్భంగా గ్రామస్తులకు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు ఆచార వ్యవహారాలు ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని దానికి గిరిజనులు పాటించడం అభినందనీయమన్నారు.

గిరిజనులు అంతా ఐక్యంగా ఉంటూ ఒకే మాట ఒకే బాటగా నడుస్తారని అదేవిధంగా ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఉంటూ ఆచార సంప్రదాయాలను పాటించాల్సిన అవసరం ఉందన్నారు. వీటిని రానున్న తరాలకు అందజేసే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కే లోవరాజు, చిన్ని జగ్గారావు, పశువుల బోగుందా, కే వెంకటరావు, ఇంగిలి జగ్గారావు, చిన్ని దేముడు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయుడు బాబా సాహెబ్



**- టిడిపి రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు**

**డుంబ్రిగుడ, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయుడని రాష్ట్ర దేశం పార్టీ కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ తుడుము సుబ్బారావు అన్నారు. డుంబ్రిగుడ కేంద్రంలోని కీర్తిశేషులు కిడారి సర్వేశ్వరరావు సామాజిక భవనంలోని మంగళవారం బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని అంబేద్కర్ యువజన సేవా సంఘం నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఆయన బాబా సాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ శిల్పి, సంఘ సంస్కర్త.. ఎంతోమంది హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడిగా చరిత్రలో నిలిచిపోయరని ఆయన అన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయంగా నిలిచిందన్నారు. ఎన్నో దేశాలు నేటికీ భారత రాజ్యాంగాన్ని చూసి తమ రాజ్యాంగాలను సరిదిద్దుకుంటున్నట్టు చెప్పారు. అపారమైన మేధస్సుతో ఉన్నత విద్యను అభ్యసించిన అంబేద్కర్ స్వతంత్ర భారతదేశపు మొదటి న్యాయశాఖ మంత్రిగా, అంటరానితనం నిర్మూలనకు సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడిగా చరిత్రలో నిలిచిపోయారనీ ఆయన చెప్పారు. అలాగే నేటి తరం నాయకులకు అంబేద్కర్ ఆదర్శప్రాయుడు అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య అలాగే స్వాభిమానానికి ప్రతీకగా అంబేద్కర్ నిలిచారని, ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికి మార్గదర్శకమని ఆయన అన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కై అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలని నేటి యువతి యువత విద్యను ఆయుధంగా తీసుకుని ఎదగాలని రాష్ట్ర డైరెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ సభ్యుడు కమ్మిడి పెద్ద సుబ్బారావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఎం శ్రీరాములు, ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షుడు మద్దిరాల నిరీక్షణ రావు, టి ఎన్ టి యు సి అరకు పార్లమెంట్ కోశాధికారి ఎం స్వామి, పీతల విలియం కేరి, నిర్మల స్థానిక ఉపాధ్యాయులు బాలకృష్ణ, సుబ్బారావు, సింహాద్రి సుధాకర్, హెల్త్ అసిస్టెంట్ రవీంద్ర, స్థానిక సెక్రటరీ గౌతమి తదితరులు పాల్గొన్నారు.

# సాగరంలో అగ్నిమాపక వారోత్సవాలు



**మాడుగుల, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా మాడుగుల మండల పరిధిలోని సాగరం గ్రామంలో అగ్నిమాపక వారోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాడుగుల మండల పరిషత్ అధ్యక్షులు తాళపురెడ్డి వెంకట రాజారం,ప్రముఖ నాయకులు దంగేటి సూర్యారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాళపురెడ్డి వెంకట రాజారం మాట్లాడుతూ, అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా వేసవి కాలంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, అగ్నిమాపక నిబంధనలను పాటించడం ద్వారా ప్రాణ ఆస్తి నష్టాలను అరికట్టవచ్చని పేర్కొన్నారు. దంగేటి సూర్యారావు మాట్లాడుతూ, ప్రమాద సమయాల్లో అగ్నిమాపక సిబ్బంది అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని, ప్రజలందరూ వారికి సహకరించాలని కోరారు.అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తూ రూపొందించిన ప్రచార పత్రాలను వారు ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# నేడు టెక్కలి లో వ్యవసాయ శాఖ మంత్రి పర్యటన



**టెక్కలి, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** టెక్కలి మండలంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం పర్యటించనున్నారు. సాయంత్రం 4 గంటలకు పలు అభివృద్ధి కార్యక్రమాలకుశంకుస్థాపన మరియు ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా టెక్కలి మండలం పరశురాంపురం జంక్షన్ నుంచి పెద్దసాన రహదారి పనులను ప్రారంభించనున్నారు. అనంతరం, టెక్కలి మండలం పొలవరం నుంచి లచ్చన్నపేట రహదారిని ప్రారంభించనున్నారు. అలాగే సీతాపురం గ్రామంలోని అంతర్గత రహదారులను కూడా ప్రారంభించనున్నారు.ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా టెక్కలి మండలం సీతాపురంలో ఆర్డబ్ల్యూఎస్, జల జీవన్ మిషన్ పథకానికి శంకుస్థాపన చేయనున్నారు.

# జర్నలిస్టులకు ఘన సత్కారం ఉత్తమ సేవలకు గుర్తింపు





**ఆనందపురం, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** సామాజిక అభివృద్ధికి కృషి చేస్తూ సేవా రంగానికి అంకితమైన ఇద్దరు జర్నలిస్టులకు ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామంలో మంగళవారం ఘన సత్కారం జరిగింది. అంబేద్కర్ జయంతి సందర్భంగా పౌర సన్మానం చేశారు. గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు తమ పత్రికల ద్వారా వెలుగులోకి తీసుకువచ్చి వాటి సమస్యకు పరిష్కారం చూపడమే గాక సేవారంగంలో కూడా ముందుండటం విశేషమని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఉప్పాడ నవీన్ కుమార్, శివ దళాయి సేవలను ప్రశంసించారు.

# పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం సమావేశం



**తగరపువలస, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** ఈనెల 16వ తేదీన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన గాదె శ్రీనివాసుల నాయుడు వార్షికోత్సవం సందర్భంగా ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పి. ఆర్.టి.యు) విశాఖపట్నం లోని అన్ని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం అయ్యారు. ఈ సందర్బంగా కార్యాచరణ రూపొందించారు. 16న ఎమ్మెల్సీ వార్షికోత్సవంలో పాల్గొవాలని, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏప్రిల్ 21వ తేదీన విశాఖపట్నం జీవీఎంసీ గాంధీ బొమ్మ వద్ద అలాగే 25వ తేదీన విజయవాడలో ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ కార్యకర్తలు అందరూ ఉపాధ్యాయ సమస్యలపై సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం. శ్రీనివాసరావు, కె.నాగేశ్వరరావు రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు దుర్గారావు, రాంబాబు, మహేష్, దామోదరరావు, కృష్ణారావు, హరికృష్ణ, రాఘవేంద్ర, రెడ్డిపల్లి అప్పలరాజు, ఎస్. రమణారావు, శంకర్, కరుణాకర్, రాజేష్, కనకరాజు, లక్ష్మణరావు, అర్జున్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మధురవాడలో యువతి అదృశ్యం

**భీమునిపట్నం, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** మధురవాడ రెవెల్లపాలెం న్యూకాలనీకి చెందిన పోతిన ఎర్రమ్మ జయంతి(19) అనే ఇంజనీరింగ్ విద్యార్థిని అదృశ్యమైనట్లు పీఎం.పాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితురాలి తండ్రి నర్సింగరావు ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. ఈనెల13వ తేదీ అర్ధరాత్రి సమయంలో ఇంట్లో నిద్రిస్తున్న జయంతి కనిపించకుండా పోయింది. అదే ప్రాంతానికి చెందిన మనోహర్ అనే యువకుడిపై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సదరు యువకుడు కూడా ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు సమాచారం. ఈఘటనపై పీ.ఎం.పాలెం సీఐ జి.బాలకృష్ణ ఆదేశాల మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేరోడివలసలో ఘనంగా 135 వ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు

- కూటమి రాష్ట్ర ప్రభుత్వం గ జిఓ నెంబర్ 3 చట్టబద్ధత చట్టం తక్షణమే చేయాలి:కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చట్టారి సాయిబాబా



**డుంబ్రిగుడ, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** మండలంలోని అరకు పంచాయతీ నేరోడివలస గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ చట్టారి సాయిబాబా ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ 135వ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. బాబాసాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి బాల బాలికలు మహిళలు వృద్ధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి కేక్ కట్ చేసుకుని మిఠాయితో నోటి తీపి చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ చటారి సాయిబాబా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల వారికి ఒక దేవుడు అందరికీ హక్కులు చట్టాలు కల్పించిన మహానుభావుడు అన్నారు. గిరిజన హక్కులు చట్టాలు ప్రస్తుత కేంద్ర బిజెపి, రాష్ట్ర కూటమి ప్రభుత్వాలు మనకు రాజ్యాంగబద్ధంగా కల్పించిన హక్కులు చట్టాలు సక్రమంగా అమలు చేయకపోవడం చాలా దురదృష్టకరమని చెప్పారు. గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీ గిరిజన నిరుద్యోగులకు న్యాయం వెంటనే అమలు చేయాలని, జి ఓ 3కు చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ మెంబర్, ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ తెలగంజి సోమేశ్వరరావు, కిషన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పాంగి గంగాధర్, ఓబిసి అల్లూరి సీతారామ రాజు జిల్లా చైర్మన్ కన్నూరి ప్రవీణ్, ఆదివాసి కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు సమరెడ్డి బంగారు రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు కుమ్మిశెట్టి అచ్చిబాబు, సాయి నాగేశ్వరరావు, నాయకులు కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకోవాలి..!! : విశాఖ సిపి బాగ్చి



**విశాఖ , ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** భారత రాజ్యాంగ శిల్పి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా విశాఖ పట్నం నగర పోలీసు కమిషనరేట్‌లో ఘన నివాళులు అర్పించారు. నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత భాగ్చి. ఆయన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ ని కొనియాడారు. సమానత్వం, మానవ హక్కులు, విద్యా స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు. 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని మచి? గ్రామంలో జన్మించిన అంబేద్కర్ బాల్యంలో అనేక వివక్షలను ఎదుర్కొన్నప్పటికీ ఉన్నత విద్యను సాధించి అనేక రంగాల్లో ప్రతిభ చూపారని ఆయన పేర్కొన్నారు. న్యాయవాది, ఆర్థికవేత్త, రాజకీయ నాయకుడు, సామాజిక సంస్కర్తగా ఆయన సేవలు అనన్యసామాన్యమని అన్నారు. “బహుజన హితాయ, బహుజన సుఖాయ” అనే సిద్ధాంతంతో ఆయన చేసిన సంస్కరణలు సమాజానికి మార్గదర్శకమని తెలిపారు. రాజ్యాంగ విలువలు అయిన సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, పోలీస్ సిబ్బంది కూడా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**సింహాచలం, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ):** సింహాచలం, విజినిగిరిపాలెం లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి ఉత్తరాంధ్ర సోషల్ మీడియా జోనల్ ఇంచార్జ్ వేమూరు మహేష్ మాట్లాడుతూ సమాజ సమానత్వానికి ప్రాణం పోసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని, ఆయన చూపిన మార్గమే దేశానికి దిక్సూచిగా అభివర్ణించారు. సామాజిక న్యాయం, సమాన హక్కుల సాధనలో అంబేద్కర్ ఆలోచనలు శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన సిద్ధాంతాలను ఆచరిస్తూ, సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు బస్వానా అప్పలనాయుడు, గ్రామీణ వికాస్ ప్రముఖ్ పవన్ కుమార్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉచిత దంత వైద్య శిబిరం



**విశాఖపట్నం, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** గీతం డెంటల్ కాలేజీ / హాస్పిటల్ మరియు తారా మసీదు కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం తారా మసీదు కమ్యూనిటీ హాల్ లో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ స్టేట్ ప్రెసిడెంట్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్, టిడిపితూర్పు నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు అయినటువంటి మహమ్మద్ రహమతుల్లా (చిన్ని బాయ్) హాజరయ్యారు. ఈ శిబిరంలో దంత పరీక్షలు, దంత శుభ్రత, చిగుళ్ల సమస్యలు, పంటి నొప్పి వంటి వివిధ దంత సమస్యలకు ఉచితంగా చికిత్స అందించారు. దంత పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులు, టూత్ పేస్ట్, బ్రష్ మౌత్ వాష్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తారా మసీదు ప్రెసిడెంట్ ఎం ఏ రజాక్ బాయ్, బాబా బాయ్, అజీజిల్లా షరీఫ్ ఇబ్రహీం బుజ్జి టిడిపి పార్టీ సీనియర్ కార్యకర్త కాలేషా గీతం డెంటల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ సిబ్బంది, డాక్టర్ అమీనా స్థానికులు పాల్గొన్నారు. డాక్టర్ అమీనా ”దంత ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం చాలా ముఖ్యం. దంత సమస్యలు కేవలం పంటికే కాకుండా మొత్తం ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. ఈ ఉచిత దంత వైద్య శిబిరం ప్రజలకు దంత ఆరోగ్యానికి సంబంధించిన అవగాహన కల్పించడానికి మరియు వారికి నాణ్యమైన చికిత్స అందించడానికి సహాయపడుతుందని తెలిపారు. మహమ్మద్ రహమతుల్లా (చిన్ని బాయ్) (ఏపీ స్టేట్ ప్రెసిడెంట్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తూర్పు నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు) మాట్లాడుతూ”ఈ ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించడం చాలా సంతోషకరం. ఈ శిబిరం ప్రజలకు దంత ఆరోగ్యానికి సంబంధించిన అవగాహన కల్పించడానికి మరియు వారికి నాణ్యమైన చికిత్స అందించడానికి సహాయపడుతుంది. ఈ శిబిరాన్ని నిర్వహించిన గీతం డెంటల్ కాలేజీ / హాస్పిటల్ తారా మసీదు కమిటీ సిబ్బందికి నా ధన్యవాదాలు తెలిపారు.

# జి కొత్తపల్లి లో ఘనంగా అంబేద్కర్ జయంతి



**అనకాపల్లి చీడికాడ, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** అంబేద్కర్ జయంతి వేడుకలను జి కొత్తపల్లిలో ఘనంగా నిర్వహించారు. పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ కొల్లి సూర్యనారాయణ ఆధ్వర్యంలో సిబ్బంది గ్రామస్తులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూ మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని అంబేద్కర్ యూత్ యువకులు సచివాలయ సిబ్బంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## సూర్యఘర్ పథకం అమలులో ఏపీ నెంబర్ వన్ కావాలి : ఎమ్మెల్యే గంటా



**భీమునిపట్నం, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :**పీఎం సూర్యఘర్ దరఖాస్తులలో దేశంలోనే మొదటిస్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ సోలార్ ప్యానెల్స్ ఇన్ స్టాలేషన్ లో కూడా అదే స్ఫూర్తి కొనసాగించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. జేవీ అగ్రహారంలో మంగళవారం జరిగిన పీఎం ఎస్సీ, ఎస్టీ సూర్యఘర్ యోజన ఉత్సవ్ లో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో 66.48 లక్షల మంది ప్రజలు సూర్యఘర్ పథకం కావాలని దరఖాస్తు చేసుకోగా అందులో ఆంధ్రప్రదేశ్ నుంచి అత్యధికంగా 14.72 లక్షల మంది ఉన్నారన్నారు. అయితే అందులో కనీసం 10 శాతం మంది కూడా ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ ఇన్ స్టాల్ చేసుకోకపోవడం విచారకరమని అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు, పార్టీ శ్రేణులు కలిసి ప్రచారం చేయడం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి ఇన్ స్టాలేషన్ లో ప్రస్తుతమున్న 6 వ స్థానం నుంచి ఆంధ్రప్రదేశ్ ను మొదటి స్థానానికి చేర్చాలని కోరారు. ఎస్సీ, ఎస్టీలకు రాష్ట్రంలో సోలార్ ప్యానెల్స్ ఉచితంగా ఇస్తున్నామని, అదనపు విద్యుత్ అమ్మకం ద్వారా ఆదాయాన్ని పొందవచ్చున్నారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా విద్యుత్ ఛార్జీలను తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చి ప్రజల మన్ననలు పొందుతున్నామన్నారు. ఈపీడీసీఎల్ ఈఈ సింహాచలం నాయుడు, జోనల్ కమిషనర్ ఎం. విజయ్ కుమార్, ఎమ్మార్వో పి.రామారావు, జడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, తాట్రాజు అప్పారావు, గరికిన ఎల్లాజీ (కింగ్), పాసి త్రినాథ్, మన్యాల సోంబాబు, గొలగాని నరేంద్ర, తమ్మిన సూరిబాబు, కె.రామానాయుడు, చెట్టుపల్లి గోపీ, జీరు సత్యం, కానూరు అచ్యుతరావు, గరే గుర్నాథ్, నాగోతి సత్యనారాయణ, చెట్టుపల్లి సన్యాసిరావు, బోయి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



**భీమునిపట్నం, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి. ఆర్. అంబేద్కర్ అని జీవిఎంసీ 3 వ వార్డు టీడీపీ అధ్యక్షులు గొలగాని నరేంద్ర కుమార్ ఆన్నారు. అంబేద్కర్ 135 వ జయంతి ని పురస్కరించుకొని మూడవ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొలగాని నరేంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శి కనకల అప్పలనాయుడు, డివిజన్ కమిటీ మరియు కూటమి నాయకులు ఆధ్వర్యంలో స్థానిక డైట్ కళాశాల వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయసాధన కు యువత ముందుకు సాగాలని ఆన్నారు. బిజెపి నాయకులు కంటూబుక్త రామానాయుడు మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప సంఘ సంస్కర్త, మహనీయుడు అని కొనియాడారు. జనసేన పార్టీ మూడవ వార్డు ప్రధాన కార్యదర్శి వాసుపల్లి అనిల్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మంచి న్యాయవాది, ఆర్థికవేత్త ఆయన వేసిన బాటలో మనమందరం నడవాలని ఆన్నారు. అనంతరం మాజీ కౌన్సిలర్ కుప్పిలి దుర్గ తనయుడు దళిత యువ నాయకులు కుప్పిలి వెంకటేష్ ఆధ్వర్యంలో రెల్లివీధిలో ఉన్న 50 మంది విద్యార్థులకు గొల్లగాని నరేంద్ర కుమార్ మరియు రాష్ట్ర నాగవంశం వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గాడు సన్యాసి నాయుడులఆర్థిక సహాయంతో స్టడీ మెటీరియల్ అందచేశారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు చురకల రమణ, అర్ధపాకల గుర్నాథరావు, పుక్కెళ్ల లక్ష్మీ కుమారి, సంకుర భుక్త జోగారావు, కంచర్ల కామేష్, వాడమొదల సత్యారావు, మహేష్ రెడ్డి, వియ్యపు పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## మండలకేంద్రంలో ఘనంగా డా. అంబేద్కర్ జయంతి



**అనంతగిరి, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో యూటిఎఫ్ నాయకులు వంతల. భాస్కరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జడ్పిటిసి దీసరి.గంగరాజు పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ డా,బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల హరిజన గిరిజనుల ఆశాజ్యోతి భారత రాజ్యాంగాన్ని రచించి భారత దేశంలో గల బలహీన బడుగు వర్గాల కోసం వారి అభ్యున్నతి కోసం రాజ్యాంగంలో గల 5షెడ్యూల్,6వ షెడ్యూల్ లలో చేర్పించి హక్కులను పొందుపరిచి రాజ్యాంగ సూత్రాలు అమలుకు పూనుకొన్నారని, నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను కాలరాస్తూ గిరిజనులపై బలహీన బడుగు వర్గాలపై దాడులు చేస్తున్నారు గిరిజన ప్రాంతంలో 1/70 చట్టం పీసా చట్టాలు అమలు కాకుండా దుర్వినియోగం చేస్తూ దురాక్రమణదారులతో కుమ్మక్కై గిరిజన ప్రాంతంలో జీవో నెంబర్ 3 నూటికి నూరు శాతం ఉద్యోగాలు ఇచ్చే జీఒలను సుప్రీంకోర్టు ద్వారా తొలగించి గిరిజన రిజర్వేషన్లపై హక్కుల పై దాడి చేస్తున్నారని విమర్శించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి శెట్టి నీలవేణి, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి టోకరు మాజీ సర్పంచ్ కిల్లో. మొసియా వైసిపి మండల అధ్యక్షుడు కొర్ర సూర్యనారాయణ ఎగువశోభ మాజీ సర్పంచ్ కొర్ర సింహాద్రి,వివిధ పార్టీనాయకులు యూటీఫ్ నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు


## అంబేద్కర్ ఆశయాల దిశగా యువత నడవాలి : సిఐ గోపాలకృష్ణ పిలుపు

### రాజ్యాంగ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి ఎస్ ఐ సంతోష్



**పోలవరం జిల్లా ( చింతూరు, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** భారత రాజ్యాంగ నిర్మాత, బలహీన వర్గాల ఆశాకిరణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు చింతూరులో ఘనంగా నిర్వహించారు. చింతూరు దళిత కుటుంబ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, లాడే శ్రీనివాసరావు నాయకత్వంలో ప్రధాన కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ శైలిలో భావోద్వేగంగా ప్రసంగించారు. అంబేద్కర్ పుట్టింది పేదరికంలోనే కానీ, చదువు వల్ల భారత రాజ్యాంగాన్ని రచించే అవకాశాం దక్కిందని, ఆయన జీవితమే మనకి పాఠం. ఎన్ని కష్టాలు వచ్చినా చదువు వదలకూడదు. యువత అంతా ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలి, మనకున్న హక్కులు అన్నీ రాజ్యాంగం ఇచ్చినవే. అవి ఎలా వచ్చాయో తెలుసుకోవాలి. అంబేద్కర్ ముందుచూపు వల్లే ఈరోజు బలహీన వర్గాలకు గౌరవం వచ్చింది" అని అన్నారు. సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ మాట్లాడుతూ "ప్రతి ఒక్కరూ రాజ్యాంగం గురించి తెలుసుకుని, చట్టాలను గౌరవిస్తూ జీవించాలి" అని సూచించారు. అంబేద్కర్ జీవన విధానం గురించి స్థానిక నాయకులు చదలవాడ కృపాకర్ మాట్లాడుతూ, "ఆయన అన్యాయానికి ఎదురు నిలబడ్డారు, చదువు ద్వారా సమాజాన్ని మార్చాలనుకున్నారు. అదే మార్గంలో మనం కూడా నడవాలి" అని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు అందరూ కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. గ్రామీణ వాతావరణంలో ఎంతో ఉత్సాహంగా వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మెల్లం నాగేంద్ర, కార్యదర్శి సుదర్శన్ కుమార్, మార్కెట్ కమిటీ సభ్యులు పసుపులేటి సాల్మన్ రాజు, గౌరవ అధ్యక్షులు గుబ్బల ఆనంద్, నక్క విజయరత్నం, ట్రెజరర్ నక్క రజనీ కుమార్, సలహాదారులు చదలవాడ కృపాకర్, గ్రామీణ వైద్యులు సాగర్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు, ప్రముఖ నాటు మందుల వైద్యుడు జమాల్ ఖాన్, మహిళ అధ్యక్షురాలు వసంత, ఉపాధ్యక్షురాలు నాగమణి, కోమలి, జీవరత్నం, దాసరి సత్యేంద్ర కుమార్, సురేష్, కట్ట శ్రీనివాస్, గంటల మహేష్, కిరణ్, పసుపులేటి సూరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన అంబేద్కర్ జయంతి



**లావేరు , ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** బడుగు బలహీన వర్గ ప్రజలు సుఖ సంతోషాలతో దేశంలో ఉన్నారంటే డాక్టర్ బాబా సాహిబ్ బి ఆర్ అంబేద్కర్ పుణ్యమేనని స్థానిక ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు అన్నారు ఈ సందర్భంగా ఆయన 135వ జయంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ కి పూలమాలవేసి నివాళులర్పించారు అదేవిధంగా రాజ్యాంగంలో రాజ్యాంగంలో ప్రపంచానికే పేరుగాంచిన అంబేద్కర్ కి ఎన్ని నివాళులర్పించిన భారతదేశ ప్రజలు రుణపడి ఉంటారని తెలిపారు రాజ్యాంగంలో అనేక రకమైన ఆర్థిక అసమానతలు తగ్గించడానికి మానవత విలువలు సమాజంలో ఎలా ఉండాలని తనదైన పద్ధతిలో ఎన్నో చట్టాలను తీసుకురావడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు దళిత నాయకులు పాల్గొన్నారు

# పెళ్లి కోసం దాచిన నగదు, బంగారం బూడిద పాలు



**ఆనందపురం, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ):** ఆనందపురం మండలం చందక పంచాయతీ పరిధిలోని లోడగల వారి కల్లాల్లో మంగళవారం యాదృచ్ఛికంగా అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. సుమారు గంట వ్యవధిలో మంటలు వేగంగా వ్యాపించి మూడు తాటాకు ఇళ్లు, రెండు పశువుల పాకలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఎవరికీ ప్రాణాపాయం జరగకపోయినా భారీ ఆస్తి నష్టం జరిగింది. స్థానికుల సమాచారం మేరకు మంటలు మొదట ఎర్రా రామనాయుడు పాకలో ప్రారంభమై గాలి ప్రభావంతో సమీప ఇళ్లకు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో లోడగల రామలక్ష్మి, లోడగల అప్పయ్యమ్మ, పతిగుళ్ల అచ్చయ్యమ్మ ఇళ్లు పూర్తిగా కాలిపోయాయి. అలాగే ఎర్రా రామనాయుడు, లోడగల పెంటయ్యకు చెందిన పశువుల పాకలు, ఎర్రా బంగార్రాజుకు చెందిన పల్సర్ బైక్ కూడా దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో లోడగల అప్పయ్యమ్మ ఇంట్లో ఉన్న సుమారు రూ. 2. 5 లక్షల నగదు కాలిపోగా, లోడగల రామలక్ష్మి ఇంట్లో ఉన్న సుమారు రూ. 7. 5 లక్షల నగదు, నాలుగు తులాల బంగారం, టీవీ, బట్టలు, నిత్యవసర వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. కుమార్తె పెళ్లి కోసం దాచిన సొమ్ము, బంగారం మొత్తం కాలిపోవడంతో రామలక్ష్మి కుటుంబం తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం సీఐ చింతా వాసు నాయుడు, ఎస్సై హరీష్, వీఆర్వో వరలక్ష్మి, గ్రామ కార్యదర్శి ప్రశాంత్ కుమార్ పరిశీలించి నష్టాన్ని అంచనా వేశారు. బాధిత కుటుంబాలను మాజీ సర్పంచ్ బంక శ్రీను, వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు బంక సత్యం పరామర్శించి నిత్యవసర సరుకులు అందించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితులకు ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ధర్మవరం అగ్రహారంలో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**పాయకరావుపేట, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ):** ప్రపంచ మేధావి, భారత రత్న, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ధర్మవరం-అగ్రహారంలో మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం-అగ్రహారం తాజా మాజీ ఉప సర్పంచ్ కలిగట్ల మాణిక్యం, బిజేపీ నాయకులు కోరుప్రోలు రమణ, మాజీ ఉప సర్పంచ్ సియ్యాదుల అచ్యుత్ కుమార్ (నానీ), టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు బండి నాగేశ్వరరావు, నగిరెడ్డి అప్పారావు, జనసేన మండల నాయకులు లంకా సంతోష్, జనసేన సీనియర్ నాయకులు తుంపాల రాంబాబు, గజిపెల్లి గణేష్, బంగారు శ్రావణ సంధ్య, కర్రి జస్వంత్ పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు

- భారతరత్న డా. బి. ఆర్. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**శ్రీకాకుళం, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. మంత్రి మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని అన్నారు. సామాజిక న్యాయం, సమాన హక్కులు, అణగారిన వర్గాల సాధికారత కోసం ఆయన చూపిన మార్గంలోనే ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను కార్యరూపంలో అమలు చేసిన పార్టీగా తెలుగుదేశం పార్టీ నిలిచిందని తెలిపారు. దేశంలో ఏ ఒక్క కులానికి, మతానికి, పౌరుడికి ఇబ్బంది కలగకుండా రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. పేద కుటుంబంలో జన్మించినప్పటికీ విద్య ద్వారా గొప్ప వ్యక్తిగా ఎదిగారని చెప్పారు. దళిత కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం వంటి చర్యలు తీసుకున్నామని మంత్రి పేర్కొన్నారు. అంబేద్కర్ కలలుగన్న సమాన సమాజ నిర్మాణమే తమ లక్ష్యమని, ఆ దిశగా ప్రజలందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ విలువలను కాపాడే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లుతో చట్టసభల్లో 33 శాతం మహిళలకు ప్రాతినిధ్యం కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దళితుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రపంచంలో బలమైన ప్రజాస్వామ్య దేశంగా భారత్ నిలవడానికి అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే కారణమని మంత్రి అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభం అయ్యే సమయానికి అన్ని సదుపాయాలు సిద్ధంగా ఉండేలా అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని ప్రవేశపెట్టాం... దాన్ని దుర్మార్గులు తొలగించారు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు బేద్కర్ విదేశీ విద్య పథకాన్ని ప్రవేశపెట్టాము, కానీ దుర్మార్గులు దాన్ని తొలగించారు. దళితుల ఉన్నత విద్య కోసం విదేశాల్లో చదువుకునేందుకు 2014--2019 కాలంలో అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. అయితే, గత ప్రభుత్వం దళితులపై వివక్ష చూపి, ఆ పథకం పేరును తొలగించి తమ సొంత పేరు పెట్టుకున్నారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. గత ప్రభుత్వంలో దళితులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. తెలుగు దేశం ప్రభుత్వంలోనే దళితులకు సముచిత స్థానం లభిస్తుందని గుర్తు చేశారు.

### సబ్సిడీపై ఆటోలు పంపిణీ చేసిన మంత్రి

మంత్రి సబ్సిడీపై మహిళలకు ఆటోలను పంపిణీ చేశారు. మహిళలు నేటి మహారాణులని మంత్రి అన్నారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. స్వయం ఉపాధి పొందేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వం అందించిన సబ్సిడీతో ఆటోలను మహిళలకు మంత్రి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో శాసన సభ్యులు గొండు శంకర్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ,జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి, దళిత సంఘాల నాయకులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తో బాజపా నేతలు భేటీ



**విశాఖ , ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ):** జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ గారూ బిజేపి జిల్లా అధ్యక్షులు పరశురామరాజు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు రాష్ట్ర మీడియా ఇంచార్జ్ మరియు గాజువాక అసెంబ్లీ నియోజకవర్గంBLA BLA 1 గా నియమితులైన కరణంరెడ్డి నరసింగరావు ,ఉత్తర నియోజకవర్గం నుండి బొత్స సురేష్,తూర్పు నియోజకవర్గం నుండి రవిరాజు,దక్షిణ నియోజకవర్గం నుండి సురేష్ బాబు,జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రెండో విడత స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 ఏప్రిల్ నెలలో ప్రారంభం కానుందని అన్నారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ప్రతి బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ప్రతి నియోజకవర్గానికి ఒక దీూా 1 ని నియమించారని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్లను కలిసి వారికి పరిచయం చేయడం జరిగిందని అన్నారు.

BLA 1 లు ప్రతి బూత్ కి ఒక BLA 2 ని నియమించాలని కోరారు. వారు మూడు నెలలు పాటు ప్రతి ఇంటికి వెళ్లి కొత్త ఓట్లు నమోదు , చనిపోయిన వారి ఓటు తీసివేత వంటి సవరణలు చేస్తారని చెప్పారు.

# రామవరం లో ఉచిత వైద్య శిబిరం..!!



**ఆనందపురం, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలం రామవరం గ్రామంలో అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమం చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. మేము సైతం సేవా సొసైటీ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. అనిల్ నీరుకొండ హాస్పిటల్ నుంచి. ఆర్థోపెడిక్. జనరల్ సర్జన్. డెంటిస్ట్. డాక్టర్లు పేషెంట్ వారి ఆరోగ్యం సమస్యలను తెలుసుకొని. వారికి తగిన మందులు ఇవ్వడం జరిగింది. పెద్ద సమస్యలు అయితే. అనిల్ నీరుకొండ హాస్పిటల్ కి పంపి వారి సమస్యలు పరిష్కారిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ దాత. శ్రీ కాకర్లపూడి శ్రీకాంత్ రాజు,ఎంపీటీసీ గొలగాని కృష్ణ,మాజీ సర్పంచ్ ఎర్ర పైడిరాజు,అగరపు గంగరాజు గనిశెట్టి పరమేశ్వర రావు,మేము సైతం అధ్యక్షులు. ఎర్ర వెంకట అప్పారావు . అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



**ఆనందపురం, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గ్రామమంతా పండుగ వాతావరణంలో మునిగిపోయి, అంబేద్కర్ ఆలోచనలు మరియు ఆయన సమాజానికి అందించిన సేవలను స్మరించుకుంటూ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సీఐ వాసు నాయుడు ముఖ్యఅతిథిగా, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ అప్పారావు, ప్రత్యేక అధికారి పి. జానకి, న్యాయవాది మరుపిల్ల చిన్నయ్య పాత్రుడు, విద్యావేత్త బావిశెట్టి రాజు, దళిత నాయకుడు జగన్నాథరావు లావేటి, మరిపిల్ల శ్రీనివాసరావు, కూరాకుల వెంకటేష్, గుండు నానాజీ, మరిపిల్ల జ్ఞానేశ్వర్ రావు, పి.వి.వి. ప్రసాద్ పట్నాయక్, మీసాల రామ నాయుడు, ముదిలి చిన్నయ్య పాత్రుడు,పంచాయతీ కార్యదర్శి వి. ప్రసాద్, వర్షం వెంకట, కోడి చంద్రరావు, ఓ ఎస్ జి ఫౌండేషన్ అధినేత శివదలాయి, పి. సీతం నాయుడు,పల్లి శివ,ఉప్పాడ చిన్నారావు,ఎన్. అప్పలరాజు,యు.శివకుమార్,ఆకుల అభి, శ్రీ చైతన్య సిబ్బంది నారాయణరావు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమం ప్రారంభంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు సమర్పించారు.అనంతరం మాట్లాడిన నాయకులు, అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమాన హక్కులు, విద్యా ప్రాధాన్యతపై ఆయన చేసిన పోరాటం భారత సమాజానికి మార్గదర్శకమైందని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయమని అన్నారు.ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు ఉప్పాడ అప్పారావు ఆర్థిక సహాయంతో సమకూర్చిన చీరలను సీఐ వాసు నాయుడు చేతుల మీదుగా గ్రామంలోని పేద మహిళలకు పంపిణీ చేశారు.హాజరైన అందరికీ మిఠాయిలు అందజేశారు.

# ఎండల తీవ్రతకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:జనసేన యువ నాయకులు, జర్నలిస్ట్ చక్రీ



**డుంబ్రిగుడ, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జనసేన యువ నాయకులు, జర్నలిస్ట్ చక్రీ ( మజ్జి వివిఎస్ చక్రధర్) సూచించారు. ఎండాకాలంలో వడదెబ్బ, డీహైడ్రేషన్ నుండి రక్షణ పొందడానికి రోజుకు 3-4 లీటర్ల నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు తాగాలని, మధ్యాహ్నం 12-4 గంటల మధ్య బయట తిరగకపోవడం, వదులుగా ఉండే కాటన్ దుస్తులు, గొడుగు, టోపీ, సన్ గ్లాసెస్ వాడటం, తేలికపాటి ఆహారం తీసుకోవడం ముఖ్యమన్నారు. అలాగే తేలికగా అరిగే ఆహారం తీసుకోవాలని కీరదోస, టమోటా, ఆకుకూరలు ఎక్కువగా తినాలని అన్నారు. నూనె, మసాలా, వేపుళ్ళు తగ్గించాలని కోరారు. అంతే కాకుండా బయటకు వెళ్లే ముందు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవడం, తరచుగా చల్లటి నీటితో మొహం కడుక్కోవడం వల్ల చర్మం పొడిబారకుండా ఉంటుందని పిల్లలు ఎండలో ఆడుకోకుండా చూడాలన్నారు. వీరికి డీహైడ్రేషన్ త్వరగా అవుతుంది, కాబట్టి జాగ్రత్తగా నీరు, రసాలు అందించాలన్నారు. ఎండలో నుంచి రాగానే వెంటనే చల్లటి నీరు తాగడం, కూల్ డ్రింక్స్, ఆల్కహాల్, కాఫీ, టీలు ఎక్కువగా తీసుకోవడం మంచిది కాదని నీరసం, తలతిరగడం, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు ఉంటే వెంటనే చల్లటి నీడలో విశ్రాంతి తీసుకుని, ఓ ఆర్ ఎస్ లేదా మజ్జిగ తీసుకోవాలని పరిస్థితి విషమిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచించారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బి.ఆర్. అంబేడ్కర్ : ఎమ్మెల్యే కూన రవికుమార్



**ఆమదాలవలస , ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ):** మంగళవారం డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఆముదలవలస బస్ స్టేషన్ వద్ద అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ఆమదాలవలస శాసనసభ్యులు మరియు రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేడ్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మాత్రమే కాకుండా, భారత రాజ్యాంగానికి రూపకర్తగా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, న్యాయం, స్వేచ్ఛలను కల్పించే అద్భుతమైన పత్రం అని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను నిర్మూలించేందుకు, అణగారిన వర్గాలకు గౌరవప్రదమైన జీవితం అందించేందుకు అంబేద్కర్ జీవితాంతం పోరాడారని ఎమ్మెల్యే గుర్తుచేశారు. విద్య, సమానత్వం, స్వాభిమానం అనే మూడు ప్రధాన విలువలను ప్రజల్లో పెంపొందించేందుకు ఆయన చేసిన కృషి అపారమని తెలిపారు. “విద్య పొందండి, సంఘటితమవండి, పోరాడండి” అనే అంబేద్కర్ సందేశం ప్రతి తరానికి మార్గదర్శకమని అన్నారు. అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఇంటికీ చేరాలని, ఆయన చూపిన మార్గంలోనే సమాజం ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం కూడా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల ద్వారా అణగారిన వర్గాలకు విద్య, ఉపాధి, సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ వేడుకల్లో కూటమి ముఖ్య నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు అర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అంబేద్కర్ జీవిత విశేషాలు, ఆయన పోరాటం, సమాజానికి చేసిన సేవలను వివరించారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఆనందపురం, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** ఆనందపరం మండలం లోని వెల్లంకిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి మాజీ మండల టిడిపి అధ్యక్షులు , సీనియర్ నాయకులు కాకర వెంకటరమణ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. భారతదేశానికి అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, వృక్ష ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాకర సురేష్ కుమార్, దళిత నాయకులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లాలో కుదిపేస్తున్న ఎండల తీవ్రత : శీతల పానీయాలకు ఎరిగిన డిమాండ్





**డుంబ్రిగుడ, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గత వారం రోజుల నుంచి ఎండల తీవ్రత కుదిపేస్తోంది. గత వారం రోజుల నుంచి ఎండల తీవ్రత ఎక్కువ కావడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఎండల తీవ్రతకు వృద్ధులు ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. ఇంట్లోని ఫ్యాన్ వేసుకుని ఉపశమనం పొందుతున్నారు. కొందరు ఆయా గ్రామాల సమీపంలోని చెట్ల కింద కూర్చొని ఉపశమనం పొందుతున్నారు. శీతల పానీయాలకు పెరిగిన డిమాండ్: ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. దీంతో అత్యవసర పరిస్థితుల్లో పట్టణ ప్రాంతాలకు వెళ్లిన ప్రజలు ఉపశమనం పొందేందుకు శీతల పానీయాల వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో శీతల పానీయాలకు భారీ డిమాండ్ పెరిగింది. పట్టణ ప్రాంతాల్లో ఎక్కడ చూసినా శీతల పానీయాల దుకాణాల్లో ప్రజలు ఎక్కువ సంఖ్యలో కనిపిస్తున్నారు. ఏది ఏమైనా ఎండల తీవ్రతతో శీతల పానీయాల దుకాణాదారులకు సిరులు కురిపిస్తున్నాయి అని చెప్ప వచ్చు.

# అంబేద్కర్ కు ఘన నివాళులు





**ఆనందపురం, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం వేములవలస జంక్షన్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను). అనంతరం వైకాపా మండల పార్టీ అధ్యక్షుడు బంక సత్యం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుమ్మెద అప్పలసూరి ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు అమూల్యమైనవని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాముఖ్యతపై ఆయన చూపిన దారి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని తెలిపారు.

ఆనాడు మాజీ ముఖ్యమంత్రివర్యులు అంబేద్కర్ గారి ఆశయాలను ఆచరణలోకి తీసుకువచ్చి ప్రజల సంక్షేమం కోసం కృషి చేశారని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయడం లేదని విమర్శించారు. సమాజంలో నిజమైన సమానత్వం, న్యాయం నెలకొల్పాలంటే అంబేద్కర్ సిద్ధాంతాలను కచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యుడు కోరాడ వెంకటరావు, గండిగుండం శ్రీను, పాండ్రంకి శ్రీను, డోల ఆనంద్, కోరాడ ముసిలి నాయుడు, కోరాడ అప్పలస్వామి నాయుడు, ఉప్పాడ సీతారాం, వెంకటరాజులతోపాటు పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ కీలక బాధ్యులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి దేశ పౌరుడు సాకారం చేయాలి

**- జాతీయ బిసి సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్, సంఘు సేవకురాలు డాక్టర్ సీపాన గుణవతి**



**విశాఖపట్నం, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** సమానత్వం మరియు సామాజిక న్యాయం ద్వారా ప్రజల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ గాఢంగా విశ్వసించారని, ఆయన ఆశయాలను సాకారం చేయడానికి ప్రతి దేశ పౌరుడు కృషి చేయాల్సిన అవసరం ఉందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్, సంఘ సేవకురాలు డాక్టర్ సీపాన గుణవతి పేర్కొన్నారు. డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ అభివృద్ధికి ఆంగ్లేయ పాలకుడు లార్డ్ రిపన్ చేసిన కృషి అభినందనీయమని అన్నారు. ఇండియన్ కౌన్సిల్స్ యాక్ట్ 1861, 1892 వంటి చట్టాల ద్వారా భారతీయులకు శాసనసభల్లో ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా ప్రజాస్వామ్యానికి పునాది పడిందని వివరించారు. ఆ తరువాత కాలంలో అంబేద్కర్ రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించి ప్రజాస్వామ్యానికి మరింత బలాన్ని చేకూర్చారని తెలిపారు. ప్రజా ప్రయోజనాల కోసం ఏర్పడిన లోక్‌సభ, శాసనసభలలో కొందరు ప్రజాప్రతినిధులు నైతిక విలువలను విస్మరించి, ప్రజల సమస్యలను పక్కనపెట్టి అనవసర విమర్శలు, పరస్పర దూషణలకు పాల్పడటం బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో గత కొన్నేళ్లుగా శాసనసభ నిర్వహణలో జరుగుతున్న పరిణామాలు ప్రజల్లో నిరాశ కలిగిస్తున్నాయని పేర్కొన్నారు . రోజుకు కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్వహించే శాసనసభలో ప్రజలకు అవసరమైన చట్టాలపై చర్చించకుండా, అధికార-ప్రతిపక్ష సభ్యులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం, మహిళలను అవమానించే వ్యాఖ్యలు చేయడం, ఆధారాలు లేని ఆరోపణలు చేయడం వంటి ఘటనలు ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పుగా మారుతున్నాయని విమర్శించారు. రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు, ఉపాధి అవకాశాలు, జీవన భద్రత వంటి కీలక అంశాలపై దృష్టి సారించాల్సిన ప్రజాప్రతినిధులు తమ స్వార్థ ప్రయోజనాలకే పరిమితమవడం దురదృష్టకరమని డాక్టర్ గుణవతి అన్నారు. ప్రజలు ఆశించిన విధంగా పాలన సాగకపోవడంతో నిరాశ చెందుతున్నారని పేర్కొన్నారు. సహజ మరణాల వెనుక కుట్రలు ఉన్నాయని ఆధారాలు లేకుండా ఆరోపణలు చేసే నాయకులు, ఆ విషయాలను ముందుగా ప్రభుత్వానికి లేదా పోలీసులకు తెలియజేయకపోవడం ఎందుకని ప్రశ్నించారు.

ఇటువంటి బాధ్యతారాహిత్య వ్యాఖ్యలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నా యని తెలిపారు. ఇలాంటి సందర్భాల్లో హైకోర్టు వారు సుమోటోగా స్పందించి, ఆధారాలు లేని ఆరోపణలు చేసిన వారిపై కేసులు నమోదు చేసి, వాస్తవాలను వెలికితీయడానికి పోలీసు శాఖకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. మొత్తంగా, డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా ప్రయోజనాల కోసం పనిచేసే ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని డాక్టర్ గుణవతి పిలుపునిచ్చారు.

### విదేశీ విద్యార్థులకు
### కనకమహాలక్ష్మి అమ్మవారి ఉద్యోగుల సహకారం

**ఒకటి తరువాయి**

తమ సొంత సొమ్ము సమకూర్చి జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం వద్దకు వెళ్లగా అక్కడ విదేశీ విద్యార్థులు అక్కడే ఉన్నందున అధికారుల సమక్షంలో వారికీ అందజేసే తమ ఉదారతను చాటుకున్నారు. దీంతో పలువురు వారి ఉదాహరణ అభినందించారు. అయితే ఈ సందర్భంగా దేవాలయ ఉద్యోగులు మాట్లాడుతూసదరు మొత్తము పూర్తిగా ఉద్యోగులు వారి వారి సొంత సొమ్ము విరాలముగా ఇచ్చినది తప్ప శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంనకు సంబందించిన సొమ్ము కాదని తెలిపారు. కొంతమంది దేవస్థానం ఇచ్చారని భావిస్తారని కానీ వారి పరిస్థితులు గమనించి తమ వేతనాల నుండి సమకూర్చిన సొమ్మును అందజేయడం జరిగిందని వారు. ఈ సందర్భంగా తెలిపారు.

# రాజ్యాంగ రక్షణే అంబేద్కర్‌కు నిజమైన నివాళి : బోనంగి చిన్నయ్య పడాల్




**చింతపల్లి, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి ప్రధాన బాధ్యత అని, ప్రైవేట్ రంగంలో అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడమే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు ఘన నివాళి అని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ పేర్కొన్నారు. మంగళవారం చింతపల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రజా సంఘాలు, ఎస్ఎఫ్ఐ, గిరిజన సంఘం కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడిన చిన్నయ్య పడాల్, ప్రభుత్వ రంగం క్షీణిస్తుండగా ప్రైవేట్ రంగం విస్తరిస్తోందని, దీంతో దళితులు, గిరిజనులకు రిజర్వేషన్లు అందని ద్రాక్షగా మారుతున్నాయని విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజన హక్కులు, చట్టాల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి జీవన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి కార్యక్రమం



**గొలుగొండ ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** గొలుగొండ మండలం కాలనీలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి కార్యక్రమం సందర్భంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు తారక వేణుగోపాల్, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు చిటికెల సాంభ మూర్తి , చోద్యం మాజీ సర్పంచ్ ఆదపురెడ్డి గోపాలకృష్ణ, జోగంపేట మాజీ సర్పంచ్ సుర్ల బాబ్జి, ఎల్లవరం మాజీ సర్పంచ్ కొల్లు రాంబాబు, రావణా పల్లి మాజీ సర్పంచ్ కొల్లు సత్యనారాయణ, గొలుగొండ మాజీ సర్పంచ్ పారేపల్లి నాగేశ్వరావు, ఎమ్మార్వో కె.నూకరాజు, ఎంపీడీవో శ్రీనివాసరావు, బీసీ కార్పొరేషన్ చైర్మన్ పుల్లేటికుర్తి రమేష్, టిడిపి మండల యూత్ ఉపాధ్యక్షులు గండేపల్లి రాము, గ్రామ పార్టీ అధ్యక్షులు పోతిన లోవ, జోగంపేట స్కూల్ చైర్మన్ గుడివాడ మురళి, దళిత సంఘం నాయకులు వీరబాబు, రాజు,తదితరులు పాల్గొన్నారు.

# నూతన డీసీపీతో భేటీ..!!

**విశాఖపట్నం , ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** విశాఖ నూతన అడ్మిన్ డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన సి.హెచ్. పాపారావు ను నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ వైస్ చైర్మన్, మనం ఉత్తరాంధ్ర రీజినల్ బ్యూరో చీఫ్ తిలక్, అలాగే మనం ప్రతినిధి గణేష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు డీసీపీకి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.1989 లో ఎస్సై గా జి కే వీధి చేరానని సీఐ గా భోగాపురం పీఎం పాలెం ఎస్బి విజయనగరం డీస్పీ గా గుంటూరు విశాఖపట్నం ట్రాఫిక్ విభాగం లో అదనపు ఎస్పీ గా రాజమండ్రి సి ఐ డి లో కూడా పనిచేసానని తెలియచేసారు ప్రమోషన్ అనంతరం విశాఖపట్నం అడ్మిన్ డి సి పి బాధ్యతలు స్వీకరించరన్నారు. అనంతరం పోలీస్ శాఖ పనితీరు, ప్రజా సమస్యల పరిష్కారం, వినియోగదారుల హక్కుల పరిరక్షణపై పలు అంశాలపై స్నేహపూర్వకంగా చర్చించారు. ముఖ్యంగా ప్రజలకు న్యాయం త్వరగా అందే విధంగా వ్యవస్థ మరింత బలోపేతం కావాల్సిన





అవసరాన్ని వారు ప్రస్తావించారు. ఈ భేటీలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అంశాలపై కూడా చర్చ జరిగింది. సమాజంలో మానవ హక్కుల పరిరక్షణ, అవగాహన పెంపొందించడం, బాధితులకు తక్షణ న్యాయం అందించడం వంటి విషయాల్లో పోలీస్ శాఖతో సమన్వయం అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రజల హక్కులను కాపాడడంలో అన్ని సంస్థలు కలిసి పనిచేయాలని సూచించారు. డీసీపీ సి.హెచ్. పాపారావు మాట్లాడుతూ ప్రజలకు న్యాయం అందించడమే తమ ప్రధాన లక్ష్యమని, చట్టపరమైన విధుల్లో పారదర్శకత, వేగం పెంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ప్రజల విశ్వాసాన్ని పెంపొందించేలా పోలీస్ శాఖ పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.అడ్మిన్ డి సి పి తో పాటు పి ఎల్ సి ఎఫ్ బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు తెలియచేసారు . ఈ కార్యక్రమంలో పరస్పర సహకారం, సమన్వయం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఇరువర్గాలు అభిప్రాయపడ్డాయి.


WANTED REPORTERS

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

రెండు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకుని ప్రజల గొంతుకై కొనసాగుతున్న మనం తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు విలేకరులు కావలెను. స్థానిక సమస్యలపై అవగాహన కలిగి తెలుగు భాషపై పట్టున్నవారు సంప్రదించగలరు..

కావలసిన జిల్లాలు

విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, మన్యం (పార్వతీపురం)

పైన పేర్కొన్న జిల్లాలకు వాటి పరిధిలోని మండలాలకు రిక్రూట్మెంట్ జరుగుతుంది.

ఆసక్తి కలవారు సంప్రదించగలరు

విలేకరులు కావలెను (కాంటాక్ట్ ఇమీడియెట్లీ)

ఎం.వి.ఎస్.జి. తిలక్, ఉత్తరాంధ్ర రీజినల్ బ్యూరో చీఫ్

e-mail id : journalist.tilak03@gmail.com

సంప్రదించాల్సిన నెంబరు : 94945 24365


# ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు

**విశాఖపట్నం, ఏప్రిల్ 14 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల స్పందన మరియు అగ్నిమాపక సేవలో భాగంగా శాఖ విశాఖపట్నం జిల్లా లో అగ్నిమాపక వారోత్సవాలు ఏప్రిల్ 14 నుండి 20 వరకు వారం దినములు నిర్వహించబడును మొదటిది రోజు సందర్భంగా సూర్య బాగ్ అగ్నిమాపక కేంద్రం, విశాఖపట్నం లో ఎం వరప్రసాద్ సహా జిల్లా అగ్నిమాపక అధికారి వారి ఆధ్వర్యంలో నిర్వహించు భాగంగా ముఖ్య అతిథిగా శంక భ్రత భాగ్చి, కమిషనర్ ఆఫ్ పోలీస్ విశాఖపట్నం వారిని ఆహ్వానించడం జరిగినది అదేవిధంగా అతిథులుగా రీజనల్ ఫైర్ ఆఫీసర్ జోన్ 1, డి నిరంజన్ రెడ్డి , కె సత్యనారాయణ ,జిల్లా అగ్నిమాపక అధికారి విశాఖపట్నం వారిని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి శంక భ్రత భాగ్చి వఈ సంవత్సరంలో అమరులైన సిబ్బంది యొక్క త్యాగ ఫలాలను స్మరిస్తూ పుష్ప గుచ్ఛమాళ్లను వేయడం జరిగినది. ఉపన్యాసంలో భాగంగా ఈ సంవత్సరాలు జరిగిన అగ్ని ప్రమాదాలు కార్యక్రమంలో హాజరైన సివిల్ డిఫెన్స్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది ,ప్రజలకు తగు సూచనలు జాగ్రత్తలు తెలపడం జరిగింది. సర్వీస్ ను గుర్తిస్తూ కృషికి ఫలితంగా వచ్చిన సేవా పథకాలను శ్రీ రీజనల్ ఫైర్ వికారి నిరంజన్ రెడ్డి కి ఫైర్ మాన్ ఎం రామ్ కుమార్ వారికి ముఖ్య అతిథి చేతుల మీదుగా మెడల్స్ ఇవ్వటం జరిగినది కార్యక్రమంలో చివరలో భాగంగా కేంద్రంలో ఏర్పాటు చేసిన అగ్ని పరికరాలు ఎగ్జిబిషన్ను పరిశీలిస్తూ వాటి యొక్క పనితీరుని తెలుసుకుంటూ, ర్యాలీ నిమిత్తము పచ్చ జెండాను ఊపి తరువాత సిబ్బంది వాహనములు నగరంలో పురవీధులు లో కరపత్రాలు ప్రజలకు పంచుకుంటూ కార్యక్రమం గించారు.

